Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 64 | హైదరాబాద్ | 26 మంగళవారం నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

# ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

▶▶స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి ▶▶ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం ▶▶కెటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా ▶▶విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన

2 లో





## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

**కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ): కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు

- ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి
- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం
- **పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ**

2లో



## మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు

రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు

బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?

మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



2లో


# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ): అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు.

## సంభాల్ కాల్పుల పై అత్యంత దురదృష్టకరం

రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,నవంబర్25(తెలంగాణవీణ):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస మరియు కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు.



2లో

## అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి

2



- 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?
- అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

మొదటిపేజీ తరువాయి

# రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు



**న్యూఢిల్లీ,నవంబర్25(తెలంగాణవీణ):**

ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియంత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్



సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో

## మానుకోట కీలకం

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

## ఫార్మా విలేజ్ ఎవరి కోసం.....

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

# సంభాల్ కాల్పుల పై అత్యంత దురదృష్టకరం

తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ-ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

మొదటిపేజీ తరువాయి

# అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి

**హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ):**

సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇగోని పక్కన పెట్టాలి

### కూటమికి మమతా బెనర్జీని లీడర్‌గా గుర్తించండి

### తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ

**న్యూఢిల్లీ,నవంబర్25(తెలంగాణవీణ):**

కాంగ్రెస్ పార్టీ ఇగోని పక్కన పెట్టాలని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని 'ఇండియా' కూటమికి లీడర్‌గా గుర్తించాలని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. ఆ పార్టీ పశ్చిమ బెంగాల్‌లో ఐదు అసెంబ్లీ స్థానాలను నిలుపుకోవడమే కాకుండా, ఇంతకుముందు బీజేపీ ప్రాతినిధ్యం వహించిన మదరిహాట్‌లోనూ గెలుపొందింది. మరోవైపు మహారాష్ట్ర ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది.దీంతో కాంగ్రెస్‌పై కల్యాణ్ బెనర్జీ విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, బీజేపీకి సవాలు విసరడానికి ఏకీకృత, నిర్ణయాత్మక నాయకత్వం కావాలని చెప్పారు. మమతా బెనర్జీ తన నాయకత్వాన్ని ఇప్పటికే నిరూపించుకున్నారని, ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించడానికి ఆమె సరైన నాయకురాలని అన్నారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఇటీవలి ఎన్నికలలో తమ వైఫల్యాలను అంగీకరించాలని చెప్పారు. వ్యక్తిగత లక్ష్యాల కంటే ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వారు తమ అహాన్ని పక్కనపెట్టాలని, మమతా బెనర్జీని ఇండియా కూటమి నాయకురాలిగా అంగీకరించాలని చెప్పారు.

# ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెలుతూనే ఉంటాం

**హైదరాబాద్,నవంబర్ 25(తెలంగాణవీణ):**

అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరపున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్దంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## డా.పి.వి.జి .రాజు ఆధ్యాత్మిక పురస్కారం అందుకోవడం నా అదృష్టం

- ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి డా.గౌరీ లక్ష్మీ బాయి

**తెలంగాణవీణ, విశాఖపట్నం :**

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మాన్సాస్ ట్రస్ట్ తో సంయుక్తంగా విశాఖపట్నం లో 25 నవంబర్ 2024 ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లోని డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియం లో డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి , పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి "డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కారాన్ని" అశోక్ గజపతి రాజు, జస్టిస్ .డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు. పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ లు ప్రదానం చేశారు. గొప్ప సామాజిక సేవా తత్పరులు, ఆధ్యాత్మిక వేత్త అయిన మహారాజా డా.పి.వి.జి.రాజు ఆధ్యాత్మిక పురస్కారం అందుకోవడం నా పూర్వ జన్మ సుకృతమని పురస్కార గ్రహీత ట్రావెన్ కోర్ మహారాణి డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి అన్నారు. మా తండ్రి పేరు మీద ఇస్తున్న పురస్కారాన్ని డా.గౌరీ లక్ష్మీ బాయి అందుకోవడం మాన్సాస్ కు ఎంతో గౌరవం అని అశోక్ గజపతి రాజు అన్నారు. జస్టిస్ డి.వి.వి. సోమయాజులు మాట్లాడుతూ డా.గౌరీ లక్ష్మీ బాయి ఆధ్యాత్మిక రచనలు ఎందరికో స్ఫూర్తి దాయకమని అన్నారు. డా.పి.వి.జి.రాజుకి "మరణాంతర పద్మ విభూషణ్ " తో భారత ప్రభుత్వం గౌరవించాలని పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సెంచురియన్ విశ్వ విద్యాలయం కులపతి డా.జి.వి.ఎన్ .రాజు , మాన్సాస్ కార్యదర్శి లక్ష్మీపతి రాజు తదితరులు ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు.తొలుత సభకు పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప దవెజి స్వాగతం పలికారు. పరిషత్ సంచాలకులు శ్రీ పి.రామచంద్రరాజు వందన సమర్పణ చేశారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల నిలిపివేత పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

కూకట్ పల్లి నియోజక వర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేయ బడ్డాయంటూ,కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు, సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంనుండి మాట్లాడుతూ,మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తామని,గత నెల రోజులుగా అధికారులు చెబుతున్నారని, అయితే ఇప్పటి వరకు చెక్కుల పంపిణీ మాత్రం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, లబ్ధి దారులు చెక్కుల కోసం కోసం తిరుగుతున్నారని, గతంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉందని, కానీ ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు మాత్రం, మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటున్నారని, ఈ విషయంపైనెల రోజులుగా కలెక్టర్, ఆర్డిఓ , ఏంఆర్ఓలకు, పలుమార్లు ఫోన్ చేసినప్పటికి, మంత్రి వస్తేనే పంపిణీ అనే సమాధానం చెప్పడం సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు, ఎమ్మెల్యే రావడం అధికారులకు ఇబ్బంది అయితే, అధికరులే పంపిణీ చేయండని తెలిపారు,అంతే కానీ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఇబ్బంది పెట్టితే ఊరుకొమని అన్నారు, ఒక వేళ మంగళవారం ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు పంపిణీ చేయకపోతే ఏంఆర్ఓ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తాం అని ప్రకటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం...
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం మానుకోవాలి

## నిబంధనల ప్రకారమే చెక్కులు పంపిణీ చేస్తారు

## కాంగ్రెస్ ప్రభుత్వం పై మీకు ఆక్రోషం ఎందుకు

## కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి





**తెలంగాణవీణ - కూకట్ పల్లి**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ, కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు శేరి సతీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ ,తన మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండి , కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని ఆరోపించారు. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటుంటే మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు, ఏ విధంగానైనా మిమ్మల్ని ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులకు గురి చేశారా, అనవసరమైన ఎమోషనల్ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే విధంగా, ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల కోసం రాజకీయ పార్టీగా ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది, కానీ అబద్ధాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ లపై విమర్శలు చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఏంఆర్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తా అని స్పష్టం చేశారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచుకోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72 వేల ఓట్లు ఎక్కడికి పోయాయో చెప్పగలవా అని ప్రశ్నించారు. ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఎవరు ఏమిటో అనేది, భవిష్యత్తులో తెలుస్తుందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో. కే పి హెచ్ బీ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్, అక్బర్, పిడికిలి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడుతదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితోపాటు నరిగే కరుణాకర్, నరిగే కనకయ్య,నరిగే మల్లేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చాక కాకుండా ముందు నుండే సిద్ధంగా ఉండాలి

రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్

**తెలంగాణ వీణ/నాచారం:**

యువత ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చాక ప్రిపేర్ అవ్వడం కాకుండా ముందు నుండే సిద్ధం ఉండాలి అని రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు.పోలీసు ఉద్యోగాలు సాధించిన సుమారు 30 మంది విద్యార్థులను,రన్నింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న సభ్యులను రాచకొండ రన్నర్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా రాచకొండ రన్నర్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం పోలీస్ నోటిఫికేషన్ లో ఏఆర్, సివిల్ ,టి ఎస్ ఎస్ పి లో సుమారు 100 మంది ఉద్యోగం సాధించారు. వీరు రానున్న రోజుల్లో ఎస్సై ఉద్యోగం సాధించే దిశగా కృషి చేయాలి దానికి రాచకొండ రన్నర్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మనము ఏదైతే సాధించాలి అనుకుంటామో దాన్ని పట్టుదలతో ఒక క్రమ పద్ధతిలో ప్రిపేర్ అయితే ఉద్యోగం తప్పక సాధించవచ్చు అని తెలిపారు.ఎలాంటి ఫీస్ లేకుండా ఫ్రీగా కోచింగ్ ఇస్తున్న రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ కు ఉద్యోగం సాధించిన విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగార్జున రెడ్డి,కృష్ణయ్య, ఓయూ జేఏసీ నాయకులు కట్ట శేఖర్ , రాచకొండ రన్నర్ సభ్యులు పాల్గొన్నారు.



## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ 1000 కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన చేగుంట మాలలు

**తెలంగాణ వీణ చేగుంట నవంబర్ 25**

జాతీయ మాల మహానాడు అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టినటువంటి సుప్రీంకోర్టు హైకో మాలలను మాదిగలను వేర్వేరుగా విడదీస్తూ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా గత 32 రోజుల నుండి భద్రాచలం నుండి పాదయాత్ర జరుగుతుంది 24 తారీకు చేగుంటకు చేరుకోగా 25వ తారీకు చేగుంట నుండి ఉదయం ఉదయం 10 గంటలకు ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ బయలుదేరడం జరిగింది దీనికి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు రేకం శ్రీరాములు మెదక్ జిల్లా అధ్యక్షులు సంజీవులు గారు మరియు మెదక్ ఇన్చార్జి ఎగ్గాడి శేఖర్ చేగుంట అధ్యక్షులు సిరిగోజి సత్యనారాయణ, కర్నే లచ్చయ్య, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, సిరిగోజి బాబు,నార్సింగ్ మండల అధ్యక్షులు బాబు చిన్న శంకరంపేట అధ్యక్షులు సంజీవ్ వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది





## రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

## ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలింపు పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,నవంబర్25(తెలంగాణవీణ):**

రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను తాజాగా కొట్టివేసింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్లో చర్చే జరగలేదని వారు వాదించారు. ఎమ్జర్జ÷న్సీ (1975-77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈ పిటిషన్లపై పలు వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 'సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది. ఇక సెక్యులర్ అనే పదం కూడా అంతే' అని పేర్కొంది.



# జిల్లా కలెక్టరేట్ కు చేరిన కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితుల ఘోష

### ఆదు కొండంటూ నిర్వాసితుల వినతి పత్రం

### చరవాణి లో మాట్లాడి సమస్య

### పరిష్కారమయ్యేలా చూస్తానంటూ కలెక్టర్ హామీ

**తెలంగాణ వీణ సిద్దిపేట**

చరవాణిలో జిల్లా కలెక్టర్ మనో చౌదరి మాట్లాడి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొండపోచమ్మ సాగర్ మామిడియాల భూ నిర్వాసితులు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన మాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇప్పిచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇల్లు ఇప్పిస్తున్నారని అన్నారు న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా రావలసిన ప్యాకేజీలు ప్రభుత్వ మన్నించాలని వేడుకున్నారు గ్రామం ఖాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము ఖాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని అన్నారు. చరవాణిలో జిల్లా కలెక్టర్ హామీ చరవాణిలో జిల్లా కలెక్టర్ ను కొండపోచమ్మ సాగర్ నీర్వాసితులు సంప్రదించగా ఆయన మాట్లాడుతూ మీకు రావాల్సిన న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని దానికోసం కొంత సమయం వేచి ఉండాలని ఆయన అన్నారన్నారు.





# చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్**

చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటదని ఇట్లాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా పిల్లలు సొంతంగా ఆలోచించే అవకాశం కలుగుతుందన్నారు. సైన్స్ ఫెయిర్ల ద్వారా ఆలోచన విధానంతో మునుముందు విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కొనియాడారు. ఎన్జీవో వారు పిల్లలకి ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయుటకు తోడ్పడిన వారిని కార్పొరేటర్ గీత ప్రవీణ్ నిర్వహకులను ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి, వారి ఉపాధ్యాయులు, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, మహమ్మద్ , చేర్యాల శ్రీనివాస్, అశోక్ చారి, ఎండి. షఫీ,శ్యామ్, ఎన్జీవో అగస్త్య మెంబర్స్ వికాస్, మొదలగు వారు పాల్గొన్నారు.





# వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు..

**తెలంగాణ వీణ, కాప్రా:**

కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వారి నాలుగు నెలల హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు ప్రణీత్ కుమార్, ఈవో మటమ్ వీరేశం, ఆలయ అనువంశిక చైర్మన్ సంకురి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకుల సమక్షంలో హుండీని లెక్కించగా రూ: 5లక్షా 83వేల 280 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. అదేవిధంగా దేవాలయంలో సంవత్సరం పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయించేందుకు, కొబ్బరి ముక్కలు సేకరించుకొనుటకు కావలసిన లైసెన్సులు పొందేందుకు నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ: 10 లక్షల55 వేల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటేష్ గౌడ్, అమరాచారి, రామకృష్ణ ప్రేమ్ కుమార్ గౌడ్,రఘు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, తదితరులు ఉన్నారు..



# ఆంజనేయస్వామి ఆలయ భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన ఆలయ శంకుస్థాపన భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ శంకుస్థాపన పాల్గొని,శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శివయ్య కు ప్రత్యేక పూజలు ..

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో నది స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరుని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమే%శ%దర్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు కీసరి బాలరాజ్ గౌడ్ ,కంలికార్ జాంగిర్ పెద్ద గురు, సుధగాని ప్రశాంత్ గౌడ్, కమ్లికర్ సాయిరాం, ఈ యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు





# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వినతి..

### కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్

**తెలంగాణ ,వీణ, ,మల్కాజిగిరి..**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, రామాంజనేయ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ లకు మంచినీటి సరఫరాను మెరుగుపరచాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆదేశాల మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు జలమండలి ఏఈ స్రవంతి గౌతంనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గౌతమ్ నగర్ పరిధిలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రాము యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు



# బిగ్ టీవీ హెల్త్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.








## అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని, అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఆలేరు పట్టణంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని, అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు..

ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వాములకు తో కలిసి అయ్యప్ప స్వామి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.






## కార్తీక మాసం సందర్భంగా భక్తులు తమ కోరికలు తీర్చమని నిష్టతో పూజలు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన కార్తీక మాసం సందర్భంగా భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు సత్యనారాయణ వ్రతాలు, పూజలు చేస్తూ భక్తితో నమస్కరించి దీపాలు వెలిగించారు





# కేటీఆర్‌కు ఘన స్వాగతం

**హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ):**

లగచర్లలో దళిత, గిరిజన రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ రోడ్డుమార్గాన మానుకోటకు బయల్దేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తగూడెం ఎక్స్ రోడ్స్ వద్ద మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఈ నెల 21న మహాధర్నా నిర్వహించాలని పార్టీ తలపెట్టినా, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులపై ఒత్తిడి తెచ్చి అనుమతి నిరాకరించేలా చేసింది. దీంతో జిల్లా నేతలు హైకోర్టును ఆశ్రయించి ఈనెల 25న మహా ధర్నా నిర్వహించేందుకు అనుమతి పొందారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానుండటంతో బీఆర్ఎస్ నాయకులు మానుకోటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ఏర్పాట్లు చేశారు.



# హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్

**హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ):**

జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.



# సీఎం రేసులో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే

**ముంబై, నవంబర్ 25 (తెలంగాణవీణ):**

మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి అనూహ్య విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. అయితే, ఇప్పుడు సీఎం ఎవరన్నది..? ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ముఖ్యమంత్రి పదవి కోసం దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే ఇద్దరూ పోటీ పడుతున్నారు. దీంతో ఎవరు సీఎం అవుతారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో తాజాగా అందుతున్న సమా చారం ప్రకారం.. మహా తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే అజిత్ పవార్ మద్దతు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో 288 సీట్లకు మహాయుతి కూటమి 235 సీట్లు నెగ్గి విజయాన్ని కైవసం చేసుకుంది. అందులో బీజేపీ 132 సీట్లతో ప్రధాన



పార్టీగా ఆవిర్భవించింది. అయితే అధికారం చేపట్టడానికి 145 మ్యాజిక్ ఫిగర్ కాగా, బీజేపీ దానికి ఎంతో దూరంలో లేదు. ఈ నేపథ్యంలో బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీసే ముఖ్యమంత్రి అవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే సీఎంగా షిండేనే కొనసాగించాలని బీజేపీలోని కొందరు నేతలు సూచిస్తున్నారు. ఈ సస్పెన్స్‌కు 24 గంటల్లో తెరపడే అవకాశం ఉంది. మరోవైపు మహారాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు తెలియజేశాయి. మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం సోమవారం ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయని శివసేనకు చెందిన మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు. తొలి విడుతలో ముఖ్యమంత్రితో పాటు 21 మంది మంత్రులతో ప్రభుత్వం కొలువు దీరనున్న దని విశ్వ సనీయంగా తెలిసింది. ముఖ్య మంత్రితో పాటు వీరు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి మినహా మరో 43 మందికి మంత్రివర్గంలో చోటు కల్పించవచ్చు. ఇందులో బీజేపీ నుంచి 21, శివసేన (షిండే) పార్టీ నుంచి 12, ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ నుంచి 10 మందికి మంత్రులుగా అవకాశం లభించ వచ్చని తెలుస్తున్నది.






# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

## ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత

## పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,నవంబర్25(తెలంగాణవీణ):**

తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కారణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతుంది. తమిళనాడు శ్రీలంక తీరం వైపునకు వెళ్లి అక్కడ మరింత బలపడబోతోంది. ప్రస్తుత అల్పపీడన ప్రభావం కొంత వరకు కోస్తా ఆంధ్రపై కనిపిస్తోంది. ఆకాశం మబ్బులు పట్టి ఉంది. ఇది వాయుగుండంగా మారితే బుధవారం నుంచి శనివారం వరకు వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీలంక సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్న అల్పపీడనం దక్షిణ కోస్తాపై ప్రభావం చూపబోతోంది. ఈ సాయంత్రం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమపై కూడా ప్రభావం ఉంటుంది. వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు బలమైన గాలులు కూడా వీస్తాయి. దీంతో చలి తీవ్రత మరింతగా పెరగొచ్చు. సముద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు కారణంగా మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సముద్రంపై అల్పపీడన ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

# శివసేన శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే

**ముంబై,నవంబర్25(తెలంగాణవీణ):**



మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

## రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్ల ఏర్పాటు

## సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం

## ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

## ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

**హైదరాబాద్, నవంబర్ 25 (తెలంగాణవీణ):**

తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు

## కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి..

## తొలుత అందుబాటులోకి రానున్న మామునూరు ఎయిర్‌పోర్టు

**హైదరాబాద్,నవంబర్25(తెలంగాణవీణ):**

తెలంగాణలో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్‌లోని మామునూరు, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సీఎం రేవంత్ సర్కారు రెడీ అయ్యింది. ఇక కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా తెలుగు వ్యక్తి రామ్మోహన్‌నాయుడు ఉండడంతో అనుమతుల విషయంలోనూ సానుకూల స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. అయితే హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అతిపెద్ద నగరమైన వరంగల్‌లో ఉన్న మామునూరులో తొలుత ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుంది. తొలి విడతలో మామునూరు ఎయిర్‌పోర్టును చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేస్తారు. వరంగల్ మహానగరం మాస్టర్ ప్లాన్ తయారీకి ఇప్పటికే ఆమోదం లభించింది. మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి ప్రక్రియను 2025 డిసెంబరుకల్లా పూర్తి చేయాలని తెలంగాణ సర్కారు టార్గెట్‌గా పెట్టుకుంది. ఆ తర్వాత 2027 సంవత్సరం నాటికి రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా మామునూరు ఎయిర్ పోర్టును డెవలప్ చేస్తారు. వాస్తవానికి నిజాం నవాబు పాలనా కాలంలో మామునూరులో ఎయిర్ పోర్టు ఉండేది. దీనికి ఇప్పటికే 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్ పోర్టు కోసం అదనంగా మరో 253 ఎకరాలను సేకరించేందుకు తెలంగాణ సర్కారు రూ.205 కోట్లను ఇటీవలే విడుదల చేసింది. రాబోయే నాలుగేళ్లలో భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు కూడా అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కోసం మూడు మండలాల పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల్లో భూసేకరణపై ఓ అంచనాకు వచ్చారు. రామగుండం పట్టణం సమీపంలో ఉన్న బసంత్‌నగర్‌లో గతంలోనే ఎయిర్‌పోర్టు ఉండేది. బీకే బిర్లా తమ సిమెంట్ పరిశ్రమ సమావేశాలకు రావడానికి దీన్ని అప్పట్లో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో కొత్తది ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు యోచిస్తోంది. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు దాదాపు 1,592 ఎకరాల్లో భూమి రెడీగా ఉందని తెలుస్తోంది. అయితే ఈ మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నుంచి అనుమతులను పొందాల్సి ఉంది.

# కాంగ్రెస్ బ్రాండ్ కోల్పోయింది

## ఎంపీ కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబర్25(తెలంగాణవీణ):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటిగా ఎంపీ కంగనా రనౌత్ అభివర్ణించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ బ్రాండ్ హోదాను కోల్పోయిందని, ఇప్పుడు ప్రాంతీయ అస్తిత్వానికి దిగజారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటిగా ఆమె అభివర్ణించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. నేటి కాలంలో ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసం కోల్పోయారని, ప్రజలు ఇప్పుడు సుస్థిర ప్రభుత్వం, అభివృద్ధిని కోరుకుంటున్నారని, మహారాష్ట్రలో బీజేపీ చారిత్రాత్మక విజయం

# లగచర్ల ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు

## కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలి

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

**హైదరాబాద్,నవంబర్25(తెలంగాణవీణ):**

లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబం ధించి బాధితులతో మాట్లాడి వివ రాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడి యాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దుర దృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్క శంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదని, ఇది ఎస్సీ, ఎస్సీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జగన్, దుర్గాప్రసాద్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

IATTE ATTOI TTAI ETAA

Srilanka
5N/6D Ramayana yatra
20th January 2025
Visiting Sights & briefed itinerary.
- Shankari Devi & Shakthi peedam in Trincomalee
- Kandy City Tour
- Nuwaraeliya City Tour
- Colombo City Tour & Shopping Tour
- Lord Vinayagar ancient Temple in Kandy
- Temple of Tooth Relic (Has to buy the entry)
- Cultural Dance Performance
- Ramboda Bhaktha Hanuman Temple
- Seetha Amman Temple
- Free entry for Gem Museum
- Free entry for Herbal Garden
- Free entry For Tea factory
Rs.54,999/-* Per Person
(Minimum paying 10 pax / Only Land Packages)
Hotels + 05 B/fast 05 Dinners per pax + Return Apt
Transfers + sharing 05 DBL rooms + Privet luxury fully A/C
vehicle throughout the tour + National Guide

Lion Satyanarayana mjf
LC Hyd. Meerpet
CHECK IN HOLIDAYS
Globe Arcade, Flat No.101-B, ECIL, Hyderabad - 500 062.
8500005757, 9618391333

IATTE ATTOI TTAI ETAA
GRAND EUROPE TOUR

- FRANCE
- BELGIUM
- NETHERLANDS
- GERMANY
- SWITZERLAND
- LIECHTENSTEIN
- AUSTRIA
- VATICAN CITY
- ITALY
April, 2025
Package cost 3.5 Lakhs


- 12/13 Days
- Flight
- Site Seeing
- 4* Accommodation
- All Meals and Visa
- 5% GST Extra
Travel Now & Pay in EMI
9618391333, 040-40203141

check-in air travels
www.checkinairtravels.com




# కేఎల్ రాహుల్ టీమ్‌లో ముఖేష్ కుమార్


ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2025, 18వ ఎడిషన్ రెండో రోజు మెగా ఆక్షన్ రసవత్తరంగా సాగుతోంది. ఐపీఎల్ ఆడే మొత్తం 10 ఫ్రాంఛైజీలు ఇందులో పాల్గొన్నాయి. 577 మంది ప్లేయర్లల్లో తమకు కావాల్సిన గెలుపు గుర్రాల కోసం పోటీ పడుతోన్నాయి. ఈ వేలం పాటలో ఫాస్ట్ బౌలర్ ముఖేష్ కుమార్‌ను కొనుగోలు చేసింది ఢిల్లీ కేపిటల్స్. ముందు నుంచి కూడా ఇదే టీమ్‌లో ఆడుతున్నాడు. అతన్ని వదలదలచుకోలేదు డీసీ. దీనికోసం 8 కోట్ల రూపాయలను అతనిపై ఇన్వెస్ట్ చేసింది. రైట్ టు మ్యాచ్‌ను కూడా ప్రయోగించింది. తన వద్ద ఉన్న ఒకే ఒక్క ఆర్టీఎం సౌకర్యాన్ని ముఖేష్ కుమార్ కోసం వినియోగించిందంటే అతనిపై ఎంత నమ్మకం ఉంచిందో అర్థం చేసుకోవచ్చు. యార్కర్లు, డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా గుర్తింపు ఉంది ముఖేష్ కుమార్‌కు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 20 మ్యాచ్‌లల్లో 24 వికెట్లు పడగొట్టాడు. 2023, 2024 సీజన్లల్లో 10 చొప్పున మ్యాచ్‌లను ఆడిన ఈ బౌలర్.. వరుసగా 7, 17 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. నిలకడగా రాణిస్తోన్నాడు. 3/14 అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్. ముఖేష్ కుమార్ కొనుగోలు చేయడానికి తొలుత పంజాబ్ కింగ్స్ ప్రయత్నించింది. ఢిల్లీ కేపిటల్స్‌తో పోరాడింది. ఒకదశలో పంజాబ్ కింగ్స్ ఆరున్నర కోట్ల రూపాయలకు బిడ్డింగ్ ఫైనల్ చేసుకుంది కూడా. ఈ దశలో డీసీ మేనేజ్‌మెంట్.. రైట్ టు మ్యాచ్ కార్డ్‌ను ప్రయోగించింది. 8 కోట్ల రూపాయలకు అతన్ని దక్కించుకుంది. ఇప్పటికే మిఛెల్ స్టార్క్ ఈ టీమ్‌లో ఉన్నాడు. అతనితో కలిసి కొత్త బంతిని పంచుకుంటాడు ముఖేష్ కుమార్. కేఎల్ రాహుల్ దాదాపుగా కేప్టెన్‌గా అపాయింట్ అవుతాడంటూ ప్రచారం జరుగుతున్న వేళ.. అతణ్ని ఎలా వినియోగించుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి అభినవ్ మనోహర్

అభినవ్ మనోహర్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లోకి దూసుకొచ్చిన కొత్త ప్లేయర్. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా కొనసాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా ఆక్షన్ సందర్భంగా తొలి రోజే ఎస్ఆర్‌హెచ్ ఓనర్ కావ్యా మారన్ కంట్లో పడ్డ కన్నడిగుడు. భారీ రేటుకు అమ్ముడుపోయాడు. 3.20 కోట్ల రూపాయలకు అతన్ని కొనుగోలు చేసింది సన్‌రైజర్స్. 2022లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అభినవ్ మొన్నటివరకు గుజరాత్ టైటాన్స్‌లో కొనసాగాడు. ఇప్పటివరకు ఆడిన 19 మ్యాచ్‌లల్లో 231 పరుగులు చేశాడు. 132.76 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడు. అతని వ్యక్తిగత అత్యధిక స్కోర్ 43. ఈ సారి వేలంపాట కోసం అభినవ్ మనోహర్‌ను గుజరాత్ టైటాన్స్ రిలీజ్ చేసింది. దీనితో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో చోటు దక్కించుకోగలిగాడు. ఐపీఎల్ వేలంపాట కొనసాగుతున్న సమయంలో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తోన్న మహారాజ ట్రోఫీ 2024లో చెలరేగాడు. ఈ టోర్నమెంట్‌లో శివమొగ్గ లయన్స్ తరఫున ఆడుతున్నాడు అభినవ్. ఈ ట్రోఫీలో భాగంగా చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపులు మెరిపించాడు. లోయర్ మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన అభినవ్.. 24 బంతుల్లోనే 59 పరుగులు చేసి, నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో ఒక ఫోర్, ఏడు భారీ సిక్సర్లు ఉన్నాయి. అతనికి తోడుగా మోహిత్ బీఏ, రోహన్ నవీన్ ధాటిగా ఆడటంతో శివమొగ్గ లయన్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు బ్లాస్టర్స్.. ఈ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ క్రమంలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయింది. కేప్టెన్ మయాంక్ అగర్వాల్ 17 బంతుల్లో 33, శుభాంగ్ హెగ్డె- 41 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 85, వికెట్ కీపర్ బ్యాటర్ సూరజ్ అహూజా- 38 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 82 పరుగులు చేయడంతో బెంగళూరు బ్లాస్టర్స్ ఇంకా ఓ ఓవర్ మిగిలివుండగానే విజయం సాధించింది.





# చరిత్ర సృష్టించిన నయా కెప్టెన్ బుమ్రా

రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 487/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150, ఆసీస్ 104 పరుగులకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లతో సత్తాచాటిన బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. అయితే రోహిత్ శర్మ గైర్హాజరీలో జట్టును గొప్పగా విజయపథంలో నడిపించిన బుమ్రా సారథిగా అరుదైన ఘనతలు సాధించాడు. పెర్త్‌లో ఆస్ట్రేలియాను ఓడించిన రెండో ఏషియన్ కెప్టెన్‌గా బుమ్రా చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ ఘనతను అనిల్ కుంబ్లే (2008) సాధించాడు. ఇక టెస్టుల్లో భారత కెప్టెన్లు బౌలింగ్‌లో సాధించిన అత్యుత్తమ గణాంకాల జాబితాలో బుమ్రా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (10/35) వర్సెస్ వెస్టిండీస్-1983బీ బిషన్ సింగ్ (10/194) వర్సెస్ ఆస్ట్రేలియా-1977బీ బిషన్ సింగ్ (9/70) వర్సెస్ న్యూజిలాండ్- 1976బీ జస్‌ప్రీత్ బుమ్రా (8/72) వర్సెస్ ఆస్ట్రేలియా- 2024బీ కపిల్ దేవ్ (8/109) వర్సెస్ ఆస్ట్రేలియా-1985.

పిచ్‌లో కాస్త ఘాటు తగ్గింది: బుమ్రావిజయానంతరం టీమిండియా కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. తాను 2018లో ఆడిన పెర్త్ పిచ్‌తో పోలిస్తే ఈ సారి పెర్త్ వికెట్‌లో ఘాటు తగ్గిందని అన్నాడు. "సిరీస్‌ను చక్కగా ఆరంభించడం సంతోషంగా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఒత్తిడికి గురైన తర్వాత గొప్పగా పుంజుకున్న తీరు పట్ల గర్వపడుతున్నాను. 2018లో పెర్త్‌లో ఆడినప్పుడు వికెట్ తొలుత సాఫ్ట్‌గా ఉంది. ఆ తర్వాత వేగంగా-వేగంగా మారిపోయింది. ఆ అనుభవంతో పోలిస్తే ఈ వికెట్ కాస్త ఘాటు తగ్గింది. ప్రక్రియ, సామర్థ్యంపైనే నేను నమ్ముతాను. అనుభవం ఎంతో ముఖ్యం. అదే ఆటలో భిన్నంగా చేయడానికి సాయపడుతుంది" "ఇక జైస్వాల్ టెస్టు కెరీర్‌ను గొప్పగా ఆరంభించాడు. అతని కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా భావిస్తున్నా. అతను బంతిని వదిలేయడం, సందర్భాన్ని బట్టి ఎటాకింగ్ గేమ్ ఆడటం బాగుంది. విరాట్ కోహ్లి గురించి మాట్లాడాలంటే.. అతను ఫామ్ కోల్పోయాడనేది ఉండదు. సవాలైన వికెట్లపై ఓ బ్యాటర్ ఫామ్‌ను అంచనా వేయలేం. అతను నెట్స్‌లో మంచి లయతో ఉన్నాడు" అని బుమ్రా పేర్కొన్నాడు.

# కేన్ విలియమ్సన్ పై ఆసక్తి చూపని సన్ రైజర్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2025, 18వ ఎడిషన్ రెండో రోజు మెగా ఆక్షన్ రసవత్తరంగా సాగుతోంది. ఐపీఎల్ ఆడే మొత్తం 10 ఫ్రాంఛైజీలు ఇందులో పాల్గొన్నాయి. 577 మంది ప్లేయర్లల్లో తమకు కావాల్సిన గెలుపు గుర్రాల కోసం పోటీ పడుతోన్నాయి. న్యూజిలాండ్ మాజీ కేప్టెన్, అన్ని ఫార్మట్లల్లో ఫిట్ అనిపించుకోగల కెపాసిటీ ఉన్న కేన్ విలియమ్సన్ అమ్ముడు పోలేదు. రెండో రోజు తొలి రౌండ్‌లో అతన్ని కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంఛైజీ కూడా ముందుకు రాలేదు. సుదీర్ఘకాలం అతన్ని అట్టి పెట్టుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ సహా ఏ టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపలేదు. ఐపీఎల్‌లో సుదీర్ఘకాలంగా ఆడుతున్న అనుభవం ఉంది కేన్ విలియమ్సన్‌కు. 2015లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. 2024 వరకూ కొనసాగాడు. మొత్తంగా 79 మ్యాచ్‌లల్లో 2,128 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని వ్యక్తిగత అత్యధిక స్కోరు 64. 125.62 స్ట్రైక్‌రేట్‌ను నమోదు చేశాడు. బ్యాటింగ్ సగటు 35.47. ఇంత మంచి ట్రాక్ రికార్డ్ ఉన్నప్పటికీ కేన్ విలియమ్సన్‌పై బెట్ వేయడానికి ఏ ఫ్రాంఛైసీ ముందుకు రాలేకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది గుజరాత్ టైటాన్స్ తరఫున రెండు మ్యాచ్‌లే ఆడాడు. గాయం వల్ల సీజన్ నుంచి అర్ధాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది. కేన్‌తో పాటు అంతర్జాతీయ మ్యాచ్‌లల్లో సత్తా చాటుతున్న పలువురు ప్లేయర్లు అన్ సోల్డ్‌గా మిగిలిపోయారు తొలి రౌండ్‌లో. అజింక్య రహానె, న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిప్స్, దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహరాజ్, శార్దుల్ ఠాకూర్, మయాంక్ అగర్వాల్‌ను ఎవరూ తీసుకోలేదు. బిడ్డింగ్స్ వేయలేదు. మలి దఫాలో వీరిలో ఎవరికి ఛాన్స్ దక్కుతుందనేది వేచి చూడాలి.



# బ్యాటింగ్ వైఫల్యంతో గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడాం: ప్యాట్ కమిన్స్



బ్యాటింగ్ వైఫల్యంతో పాటు ప్రణాళికలకు తగ్గట్లు ఆడకపోవడమే తమ ఓటమిని శాసించిందని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందని చెప్పాడు. ఏదో ఒక మ్యాచ్‌లో ఏది కలిసి రాదని, ఈ మ్యాచ్ కూడా అలాంటిదేనని తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా సోమవారం ముగిసిన తొలి టెస్ట్‌లో భారత్ 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. 534 పరుగుల భారీ లక్ష్యచేధనతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 238 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో బుమ్రా, సిరాజ్ మూడేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టాడు. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణాకు తలో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ప్యాట్ కమిన్స్... తప్పిదాలపై ఫోకస్ పెట్టి అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌కు సిద్ధమవుతామని తెలిపాడు. తమ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయామన్నాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ మ్యాచ్ కోసం మేం బాగానే సన్నదమయ్యాం. జట్టులోని ప్రతీ ఒక్కరు ఉత్సాహంగా కనిపించారు. కానీ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఇదే మా ఓటమిని శాసించింది. రెండు రోజులు విశ్రాంతి తీసుకొని అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలు పెడుతాం. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. తొలి టెస్ట్‌లో చేసిన తప్పిదాలపై చర్చిస్తాం. ఈ మ్యాచ్‌లో మాకు ఏది కలిసిరాలేదు. రెండో రోజు నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా తొలి రోజు ఆటలో మా బ్యాటింగ్ వైఫల్యం తీవ్ర నష్టం చేసింది. ఆ రోజు మేం బ్యాట్‌తో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. జట్టులో చాలా మంది అనుభవం కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. టీమ్ ఓటమికి దారితీసిన కారణాలను విశ్లేషిస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్ సందర్భంగా సరదా ఘటన చోటు చేసుకుంది. మ్యాచ్ అనంతరం బుమ్రా, కమిన్స్.. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్‌కు సిద్ధమయ్యారు. ఇద్దరు ముచ్చట్లో మునిగిపోయారు. హోస్ట్ ఆడమ్ గిల్ క్రిస్ట్.. ప్యాట్ కమిన్స్‌ను పిలవగా.. అతను వినిపించుకోలేదు. బుమ్రాతో మాటల్లో లీనమయ్యాడు.

# తననెవరో అందరికీ తెలుసు.. రిలేషన్‌షిప్‌పై రష్మిక మందన్న



టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ –రష్మిక మందన్నా. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు,కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.ఇ

# మాజీ ప్రేయసితో వెంకటేష్ డ్యుయట్

వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా జనవరి 14న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం వెంకటేశ్, ఆయనకు ఎక్స్ గర్ల్ ఫ్రెండ్‌గా నటిస్తున్న మీనాక్షి చౌదరిలపై ఓ అందమైన పాటను దర్శకుడు అనిల్ రావిపూడి చిత్రీకరించే పనిలో ఉన్నారు. డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఈ పాట చిత్రకరణ జరుగుతున్నది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ఈ ఒక్క పాటను మాత్రమే చిత్రీకరిస్తామని, త్వరలోనే మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెడతామని చిత్ర సమర్పకులు దిల్‌రాజు తెలిపారు. ఐశ్వర్య రాజేష్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, వీటీ గణేశ్, మురళీధర్‌గౌడ్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, నిర్మాత: శిరీష్, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.



# వర్మ ఫోన్ స్విచ్ఛాఫ్

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.





## నేనంటే తనకు అస్సలు పడదు : అషికా రంగనాథ్

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెరపైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్. ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని తెలిపింది అషికా.

# హిందీలో ఎన్‌టీఆర్‌కు రెండో సినిమా

జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్‌ఆర్‌ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written